RNI-TELTEL/2017/72695

7 జనవరి 2023

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :308

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## 13 పేపర్లు చదివే చిన్నదొరకు రైతు ఆత్మహత్య వార్త కనిపించలేదా



హైదరాబాద్ : కామారెడ్డిలో రైతులు చేస్తున్న ఆందోళనపై వైఎస్సార్?టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. రోజూ 13 పేపర్లు చదివే చిన్న దొరకు రైతు ఆత్మహత్య వార్త కంటికి కనిపించలేదా అని ప్రశ్నించారు.

వివరాలు 2లో..

## కామారెడ్డి కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత...


# బండి సంజయ్ అరెస్ట్

- మునిసిపాలిటీ మాస్టర్ ప్లాన్ రద్దు కోరుతున్న రైతులు
- రైతులకు మద్దతుగా బండి సంజయ్ నిరసన
- కలెక్టరేట్ లోకి చొచ్చుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తల యత్నం
- సంజయ్ ని తరలిస్తుండగా అడ్డుకున్న కార్యకర్తలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాల యం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కామారెడ్డి మునిసిపాలిటీ నూతన మాస్టర్ ప్లాన్ ముసాయిదాను రద్దు చేయాలంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇండస్ట్రియల్ జోన్ కు తమ భూములు ఇచ్చే ప్రసక్తేలేదని వారు స్పష్టం చేస్తున్నారు. రైతులకు మద్దతుగా తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ కూడా రంగంలోకి దిగారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలంటూ కలెక్టరేట్ ఎదుట ఆయన నిరసనకు దిగారు. కలెక్టర్ తో మాట్లాడేంత వరకు నిరసన వీడేదిలేదంటూ అక్కడే బైఠాయించారు. అక్కడికి భారీగా చేరుకున్న బీజేపీ కార్యర్తలు కలెక్టరేట్ లోకి చొచ్చుకువెళ్లేం దుకు యత్నించారు. ఈ నేపథ్యంలో, పోలీసులు బండి సంజయ్ ని అరెస్ట్ చేశారు. ఆయనను పోలీసు వాహనంలోకి ఎక్కించి తరలించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అక్కడ పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పోలీసు వాహనాలపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. దాంతో కామారెడ్డి కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ఘటనలో ఓ పోలీసు వాహనం ధ్వంసమైంది. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## రేవంత్.. పార్టీ మారినందుకు ఎంత తీసుకున్నవ్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** టీడీపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన రేవంత్ రెడ్డికి ఎంత లబ్ది చేకూరిందో చెప్పాలని పైలెట్ రోహిత్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్టీ మారినందుకు టీడీపీ నుంచి లాభం చేకూరిందా లేక కాంగ్రెస్ నుంచ లబ్ది పొందాడో చెప్పాలని అన్నారు. 12 మంది

వివరాలు 2లో..

## ప్రయాణికులకు టీఆర్ఎస్ ఆర్టీసీ గుడ్ న్యూస్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** టీఎస్ ఆర్టీసీ గుడ్ న్యూస్ చెప్పింది. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణీకుల కోసం సికింద్రాబాద్(జేబీఎస్)- కరీంనగర్ మధ్య శనివారం నుంచి 20వ తేదీ వరకు వరకు 830 ట్రిప్పుల బస్సులు నడపనున్నట్లు కరీంనగర్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఖుస్రో షా ఖాన్ తెలిపారు. ఏపీ నుంచి కరీంనగర్ కు మరొక 15 బస్సులు, బెంగళూరు నుంచి కూడా అవసరం మేరకు బస్సు లు నడిపిస్తామని చెప్పారు.

వివరాలు 2లో..

## మీరు ఆశీర్వదిస్తే రెట్టింపు

# అభివృద్ధి చేస్తాం

- హుజూర్ నగర్ లో కేటీఆర్ సభ
- సిగ్గులేని కేంద్రమంత్రి అంటూ కిషన్ రెడ్డిపై ఫైర్
- సన్నాసులు అంటూ బీజేపీ ఎంపీలపై విమర్శలు
- తమ పన్నులను బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఖర్చుచేస్తున్నారని ఆగ్రహం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ మంత్రి కేటీఆర్ కేంద్రంపై ధ్వజమెత్తారు. హుజూర్ నగర్ సభలో ఆయన మాట్లాడుతూ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. కేంద్రానికి తెలంగాణ నుంచి రూ.3.68 లక్షల కోట్ల పన్నులు చెల్లించామని అన్నారు. తెలంగాణకు కేంద్రం రూ.1.68 లక్షల కోట్లు మాత్రమే ఇచ్చిందని వెల్లడించారు. రూ.2 లక్షల కోట్లు ఇంకా తెలంగాణకే బాకీ ఉన్నారని తెలిపారు. కానీ సిగ్గులేని కేంద్రమంత్రి, ఇక్కడుండే నలుగురు సన్నాసి ఎంపీలు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎవరి సొమ్ముతో ఎవరు కులుకుతున్నారో అవగాహన లేదు, కనీసం ఇంగితం లేదు... కేసీఆర్ గారిపై పనికిమాలిన వాగుడు వాగుతుంటారు అని విమర్శించారు. తెల్లారిలేస్తే పనికిమాలిన బూతులు మాట్లాడడం, మతం పేరుతో పనికిమాలిన రాజకీయం చేయడం తప్ప వాళ్లకు మరో పనిలేదని అన్నారు. "ఇక్కడుండే బీజేపీ నేతలను, కేంద్రాన్ని అడుగుతున్నా... ఎవరి సొమ్ముతో ఎవరు కులుకుతున్నారు? తెలంగాణ చెల్లించిన లక్షల కోట్ల రూపాయల పన్నులు బీజేపీ పాలిత వెనుకబడిన రాష్ట్రాల్లో వాడుతున్నది నిజం కాదా? నేను చెప్పింది తప్పయితే మంత్రి పదవికి రాజీనామా చేస్తా... నేను చెప్పింది తప్పు అని నిరూపించలేకపోతే కిషన్ రెడ్డి రాజీనామా చేయడం అటుంచి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పగలరా? ఆ సంస్కారం ఉందా?" అని కేటీఆర్ సవాల్ విసిరారు. తన సవాల్ తో కిషన్ రెడ్డి పదవికి రాజీనామా చేస్తాడని తాను అనుకోవడంలేదని, ఆ పని ఆయనకు చేతకాదని అన్నారు. తెలంగాణ ఉద్యమం జరుగుతున్న సమయంలోనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయలేని అసమర్థుడివి, దద్దమ్మవి నువ్వు అంటూ కిషన్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజమెత్తారు. "కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ వచ్చిన నాడు మన తలసరి ఆదాయం రూ.1,24,000... కానీ ఇవాళ తెలంగాణ తలసరి ఆదాయం రూ.2,78,000... ఇది నేను చెబుతున్న లెక్క కాదు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెబుతున్న లెక్క. అదే సమయంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ తలసరి ఆదాయం రూ.1,49,000 మాత్రమే. అంటే.. మనలో సగం! దీన్ని బట్టి ఎవరు సమర్థుడో, ఎవరు అసమర్థుడో అర్థమవుతోంది. ఇంకో బీజేపీ సన్నాసి మాట్లాడుతున్నాడు...

వివరాలు 2లో..



## ఢిల్లీ మున్సిపల్ మేయర్ ఎన్నిక వాయిదా

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఢిల్లీ మున్సిపల్ మేయర్ ఎన్నిక వాయిదా పడింది. ఆమ్ ఆద్మీ పార్టీ , సభ్యుల మధ్య ఘర్షణ జరగడంతో మేయర్ ఎన్నిక వాయిదా వేస్తున్నట్టు అధికారులు ప్రకటించారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ తదుపరి నోటీసు వచ్చే వరకు ఎన్నికలను వాయిదా వేయాలని నిర్ణయించారు. కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగడంతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అరవింద్ కేజ్రీవాల్‌ను లక్ష్యంగా చేసుకుని నినాదాలు చేశారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్

వివరాలు 2లో..

## భారత్ చేరుకున్న అంతర్జాతీయ ప్రయాణికుల్లో

# 11 కరోనా వేరియంట్ల గుర్తింపు

- పలు ప్రపంచ దేశాల్లో మరోసారి కరోనా కలకలం
- ఉనికిని చాటుకుంటున్న ఒమిక్రాన్ సబ్ వేరియంట్లు
- భారత్ ఎయిర్ పోర్టుల్లో కరోనా పరీక్షలు
- శాంపిళ్లకు జీనోమ్ సీక్వెన్సింగ్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఒమిక్రాన్ సబ్ వేరియంట్ బీఎఫ్-7 వేగంగా వ్యాపించే సామర్థ్యం గలదన్న నేపథ్యంలో ఇటీవల భారత్ లో కరోనా శాంపిళ్లకు జీనోమ్ సీక్వెన్సింగ్ నిర్వహిస్తున్నారు. ఎయిర్ పోర్టుల్లో అంతర్జాతీయ విమాన ప్రయాణికులకు కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో, భారత్ చేరుకున్న అంతర్జాతీయ ప్రయాణికుల్లో 11 ఒమిక్రాన్ సబ్ వేరియంట్లను గుర్తించారు. డిసెంబరు 24 నుంచి జనవరి 3వ తేదీ మధ్యన విదేశాల నుంచి 9.05 లక్షల మంది భారత్ చేరుకోగా, వారిలో 19,227 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. అందులో 124 మందికి కరోనా పాజిటివ్ వచ్చింది. వారిలో 40 మంది నుంచి సేకరించిన శాంపిల్స్ కు జీనోమ్ సీక్వెన్సింగ్ చేయించడంతో ఈ 11 కొత్త వేరియంట్లు బయటపడ్డాయి. వాటిలో ఒమిక్రాన్ సబ్ వేరియంట్లలో ఒకటైన ఎక్స్ బీబీ శ్రేణిలో వరుసగా ఎక్స్ బీబీ1, ఎక్స్ బీబీ2, 3, 4, 5 తోపాటు బీక్యూ1.1 శ్రేణిలో బీక్యూ1.122, బీక్యూ 1.1.5:9 తదితర వేరియంట్లు ఉన్నాయి.

## గుండెపోటుతో డ్రైవర్ మృతి...

### ములుగు జిల్లాలో పొదల్లోకి దూసుకెళ్లిన బస్సు



- కాణిపాకం నుంచి యాదాద్రి వెళుతున్న బస్సు
- ఒక్కసారిగా సీటులో ఒరిగిపోయిన డ్రైవర్
- అదుపుతప్పి రోడ్డుపక్కకు దూసుకెళ్లిన బస్సు
- పలువురికి స్వల్ప గాయాలు

వివరాలు 2లో..

హైదరాబాద్ ములుగు జిల్లాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో యాత్రికులు వెళుతుండగా, బస్సు డ్రైవర్ గుండెపోటుకు గురయ్యాడు. డ్రైవర్ మృతి చెందడంతో అదుపుతప్పిన బస్సు రోడ్డు పక్కన

## ఎన్ని సినిమాలు చేసినా ఇంకా కసి తీరలేదు

- ఒంగోలులో జరిగిన 'వీరసింహారెడ్డి' ప్రీ రిలీజ్ ఈవెంట్
- ఈ రోజు నుంచే సంక్రాంతి పండుగ మొదలైందన్న బాలయ్య
- స్పెషల్ గెస్టుగా అర్హత బి. గోపాల్ కే ఉందంటూ ప్రశంసలు
- శ్రుతి హాసన్ సక్సెస్ ఫుల్ హీరోయిన్ అంటూ కితాబు
- హనీ రోజ్ పాత్ర గురించి చెప్పనన్న బాలయ్య

వివరాలు 2లో..



## నన్ను గెలకొద్దు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ మంత్రి ప్రశాంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బేవకూఫ్ అంటూ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. ప్రశాంత్ రెడ్డి ఒక బేవకూఫ్ అని అన్నారు. అరేయ్ నీ పని నీవు చేసుకో, నన్ను గెలకొద్దు అని హెచ్చరించారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకొచ్చింది మోదీ కాదా? అని ప్రశ్నించారు. ప్రశాంత్ రెడ్డీ నీవు ఏం తిటున్నావ్... మీరు నన్ను కొట్టడం కాదు.. మిమ్మల్లే ఎడమ కాలు చెప్పుతో కొట్టాలి అని అన్నారు. మీ కారు సింబల్ పైన చెప్పు సింబల్ పెట్టుకోండి అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక దుర్మార్గుడని విమర్శించారు.

## ఈనెల 26 నుండి పాదయాత్ర చేస్తా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పాదయాత్రకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఈనెల 26 నుండి పాద యాత్ర చేస్తామని చెప్పారు. పాదయాత్ర ఎక్కడి నుంచి ప్రారంభించాలనే దానిపై మూడు ప్రాంతాలు . పరిశీలనలో వున్నాయని తెలిపారు. భద్రాచలం, జోడేఘ డ్, జోగులాంబ వీటిలో ఏదోఒకటి ప్లేస్ ఫైనల్ అవుతుందన్నారు. తెలంగాణ కాంగ్రెస్

వివరాలు 2లో..

# ఢిల్లీ మున్సిపల్ మేయర్ ఎన్నిక వాయిదా

- మొదటి పేజి తరువాయి

సక్సేనా నియమించిన తాత్కాలిక స్పీకర్ సత్య శర్మ, మేయర్ ఎన్నికకు ముందు సభకు నామినేటెడ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడంపై గందరగోళం నెలకొంది. ఎన్నికైన సభ్యులను కాకుండా నామినేటెడ్ సభ్యులను ఎలా ముందుగా ప్రమాణ స్వీకారం చేస్తారంటూ సభ్యులు ఆందోళనకు దిగారు. మనోజ్ కుమార్‌ను ప్రమాణ స్వీకారం చేయడానికి ఆహ్వానించడంతో కౌన్సిలర్లు నినాదాలు చేశారు. తమ ప్రభుత్వాన్ని సంప్రదించకుండా లెఫ్టినెంట్ గవర్నర్ 10 మంది నామినేటెడ్ సభ్యుల పేర్లను పేర్కొనడంపై ఆప్ అభ్యంతరం తెలిపింది.

# ఈనెల 26 నుండి పాదయాత్ర చేస్తా

- మొదటి పేజి తరువాయి

కొత్త ఇన్ ఛార్జీ వచ్చిన తర్వాత ఫైనల్ చేస్తామని స్పష్టం చేశారు. రోజుకు 19 కిలోమీటర్లు, 126 రోజులు యాత్ర ఉంటదని తెలిపారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు,నేతలు అందరూ సమన్వయంతో పనిచేయాలని మీడి యా చిట్ చాట్ లో పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే లక్ష్యంతో రేవంత్ రెడ్డి ఈ యాత్ర చేయనున్నారు. త్వరలోనే యాత్రకు సంబంధిం చిన రూట్‌మ్యాప్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రకటించనుందని చెప్పారు. ఇటీవల మల్లిఖార్జున ఖర్గేతో జరిగిన భేటీలోనూ పాద యాత్రకు సంబంధించి రేవంత్ చర్చించినట్లు సమాచారం. అందుకు ఖర్గే కూడా సుముఖత వ్యక్తం చేశారని రేవంత్ వర్గం నాయకులు చెబుతున్నారు.

# గుండెపోటుతో డ్రైవర్ మృతి...

- మొదటి పేజి తరువాయి

ఉన్న పొదల్లోకి దూసుకెళ్లింది. వెంకటాపురం మండలం వీరభద్రపురం వద్ద ఈ ఘటన జరిగింది. ఆ సమయంలో బస్సులో 45 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. కొందరికి స్వల్ప గాయాలు కాగా, వారిని వెంకటాపురం ఆసుపత్రికి తరలించారు. బస్సులోని వారు కాణిపాకం నుంచి యాదాద్రి వెళుతున్నారు. వారంతా చిత్తూరు జిల్లాకు చెందినవారని గుర్తించారు. కాగా, డ్రైవర్ ఒక్కసారిగా సీటులోనే ఒరిగిపోవడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. పొదల్లోకి వెళ్లి ఆగిపోయిన బస్సు నుంచి వెంటనే కిందికి దిగిపోయారు. వారిలో కొందరు 108కి ఫోన్ చేయగా, ఆరోగ్య సిబ్బంది వచ్చి పరీక్షించగా, డ్రైవర్ అప్పటికే మరణించినట్టు వెల్లడైంది.

# మీరు ఆశీర్వదిస్తే రెట్టింపు అభివృద్ధి చేస్తాం

- మొదటి పేజి తరువాయి

కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాల్జేశాడట. మోదీ కంటే ముందు ఉన్న 14 మంది ప్రధానులందరూ కలిసి రూ.56 లక్షల కోట్ల అప్పులు చేస్తే, నరేంద్ర మోదీ ఒక్కడే ఈ ఎనిమిదేళ్లలో రూ.100 లక్షల కోట్ల అప్పులు చేశాడు. దేశంలో పుట్టే ప్రతి పిల్లవాడి తలపై రూ.1,25,000 రుణభారం మోపుతున్నాడు. కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం భారతదేశానికి దిక్సూచిలా ఉండే పథకాలను అమలు చేసింది. మేం అప్పులు తెచ్చామంటే, ఆ అప్పులు ఎవరికోసం చేశాం? ఇదే ఉమ్మడి నల్గొండ జిల్లా దామెరచర్లలో 5 వేల మెగావాట్ల సామర్థ్యంలో అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్టు కడుతోంది తెలంగాణ ప్రభుత్వం. మేం చేస్తున్నది అప్పు కాదు... అది భవిష్యత్తు మీద పెట్టుబడి. మిషన్ భగీరథలో ఇంటింటికీ నల్లా నీరు అందించడానికి రూ.40 వేల కోట్లు తీసుకువచ్చాం.

నల్గొండలో ఫ్లోరోసిస్ ను రూపుమాపింది మన కేసీఆర్ ప్రభుత్వం. ఆరోగ్యం మీద అది అప్పా? లేక పెట్టుబడా? అనేది ఆలోచించండి. రూ.2 వేల కోట్లతో ఎత్తిపోతల పనులు జరుగుతున్నాయంటే అది రైతన్నల కోసం పెట్టుబడి కాదా? దీన్ని కూడా అప్పు అంటారా? కాళేశ్వరం కోసం లక్ష కోట్లు వెచ్చించి సాగునీటి కోసం, తాగునీటి కోసం, విద్యుచ్ఛక్తి కోసం అప్పు తెచ్చి భవిష్యత్ మీద పెట్టుబడి పెట్టి సంపదను పునరుత్పత్తి చేస్తుంటే మీ కళ్లెందుకు మండుతున్నాయి?" అంటూ కేటీఆర్ నిప్పులు చెరిగారు.

# కంటి వెలుగు కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరం

-జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం



**కోదాడ, :** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోదాడను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిపోర్టులు, రిజిస్టర్లు పరీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం కోసం ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాలలో 141 ప్రత్యేక క్యాంపులో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల దాటిన వారికి కంటికి సంబంధించిన సమస్యలపై ప్రత్యేక పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గర్భిణీ వివరాలు ఆన్లైన్లో పొందుపరిచి, గర్భిణీ స్త్రీలకు కావలసిన ఆరోగ్య సూచనలు సలహాలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు చేసుకునే విధంగా గర్భిణీ స్త్రీలకు అవగాహన పెంచాలని అన్నారు. వ్యాధి నిరోధక టీకాలు చిన్నారులకు సకాలంలో ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్, డాక్టర్ జోష్ణ , సురేంద్ర, రూపవతి, కల్పన కళ్యాణి, రాధా, వీరలక్ష్మి, మంగ, ప్రమీల తదితరులు ఉన్నారు.

# భారతదేశానికి దిక్సూచిలా తెలంగాణ పాలన

- మంత్రి కెటిఆర్







**హుజూర్ నగర్, :** తెలంగాణ రాష్ట్ర పాలన భారతదేశానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర మంత్రి కె.తారక రామారావు చెప్పారు. సూర్యాపేట జిల్లా హుజుర్‌నగర్‌లో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రూ. 30 వేల కోట్లతో దామరచర్లలో అల్ట్రా మెగా వపర్ ప్లాంట్‌ను నిర్మిస్తున్నది తెలంగాణ ప్రభుత్వం అని స్పష్టం చేశారు. ఇవాళ ఇంటింటికి సీఎం కేసీఆర్ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. తెలంగాణలో పల్లె ప్రగతి ద్వారా అద్భుతంగా పల్లెలు బాగు పడ్డాయని, భారతదేశంలోనే తెలంగాణా గ్రామ పంచాయతీలు గొప్ప గుర్తింపు తెచ్చుకున్నాయని తెలిపారు. ఉప ఎన్నికల తర్వాత హుజుర్‌నగర్ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందిందని చెప్పారు. ఎవరి వల్ల రాష్ట్రం ముందుకు పోతుందో ప్రజలే గమనించాలని సూచించారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారింది.. దేశాన్ని బాగు చేయాలన్నదే కేసీఆర్ లక్ష్యం అని కేటీఆర్ తేల్చి చెప్పారు. కమలం ఉచ్చులో యువత పడొద్దని, అత్యంత ప్రమాదకరమైన పార్టీ భారతీయ జనతా పార్టీనని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. మతాల మధ్య పంచాయతీ పెట్టడం బీజేపీ పనినని ధ్వజమెత్తారు. కిషన్ రెడ్డి లాంటి సన్నాసి నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడు. ఆయన మాట్లాడేవన్ని అబద్ధాలు.. నిలదీస్తే ఒక్క సమాధానం కూడా చెప్పండని మండిపడ్డారు. బీజేపీ వల్ల కార్పొరేట్ శక్తులు బాగు పడ్డాయని, ప్రజలు మాత్రం మరింత అగాధంలోకి వెళ్లారని చెప్పారు. మోదీ వల్ల దేశం అప్పుల పాలైందని, దేశం అభాసు పాలైందన్నారు. దేశానికి వేగు చుక్క మన తెలంగాణ అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చే నిధులు రాకపోతే నోరు కూడా మెదపని సన్నాసులు బీజేపీ నాయకులు అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. తెలంగాణలో మత విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని కుట్రలు చేస్తున్నది బీజేపీ అని మండిపడ్డారు. బీజేపీ వల్ల ఒక దళితుడు గాని, ఒక గిరిజన వ్యక్తి గాని బాగుపడ్డ దాఖలాలు లేవు అని స్పష్టం చేశారు.

# ఎన్ని సినిమాలు చేసినా ఇంకా కసి తీరలేదు

**విజయవాడ :** బాలకృష్ణ హీరోగా రూపొందిన 'వీరసింహారెడ్డి' ఈ నెల 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఒంగోలులో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంటులో బాలకృష్ణ మాట్లాడుతూ .. "ఈ రోజు నుంచే సంక్రాంతి పండుగ మొదలైంది. అందువలన మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ ఫంక్షన్ కి ఎవరిని పిలుద్దామని అడిగారు. ఈ వేదికను శాసించే హక్కు ఎవరికీ లేదు .. నాకు ఎన్నో హిట్లు ఇచ్చిన బి. గోపాల్ కి మాత్రమే ఉందని చెప్పి ఆయనను ఆహ్వానించాను" అన్నారు. "నటీనటుల టాలెంటును వెలికితీసే సత్తా ఉన్న ఒంగోలు గిత్త .. గోపీచంద్ మలినేని. నిజంగానే ఆయన డైరెక్ట్ చేసిన ఈ సినిమా ఒక 'భైరవద్వీపం. .. 'ఆదిత్య 369' .. 'అఖండ' సినిమాల మాదిరిగా చరిత్రలో నిలిచిపోతుంది. ఎన్ని సినిమాలు చేసినా ఇంకా కసి తీరలేదు. విభిన్నమైన పాత్రలను చేస్తూ వెళుతున్నాను. ఎప్పటికప్పుడు ఇంకా ఏదైనా కొత్తగా చేయాలనే తపన ఉండాలనేది నాన్నగారి నుంచి నేర్చుకున్నాను" అని చెప్పారు. "ఇక శ్రుతి హాసన్ లక్కీ హీరోయిన్ అనడం కంటే .. సక్సెస్ ఫుల్ హీరోయిన్ అనడం కరెక్ట్. ఎందుకంటే తను చాలా కష్టపడి పైకొచ్చింది. తను మంచి డాన్సర్ అనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. హనీ రోజ్ కి తెలుగులో ఇదే ఫస్టు మూవీ. తనని చూడగానే భలే అమ్మాయిని పట్టారే అనిపించింది. తన పాత్రను గురించి నేను చెప్పను .. సినిమా చూసిన తరువాత మీరే చెప్పుకుంటారు" అంటూ ఈ సినిమా కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఈ వేదికపై శ్రుతి హాసన్ కూడా స్టెప్పులు వేయడం కొసమెరుపు.

# సహచర కౌన్సిలర్ ఇంటిపై దాడి అమానుషం



**కోదాడ, :** సూర్యాపేట జిల్లా కోదాడ మునిసిపాలిటీలో కాంట్రాక్ట్ పద్ధతిపై నియమించబడిన 70 మంది పారిశుద్ధ్య కార్మికులకు, వారు పని చేసిన కాలంకు జీతాలు చెల్లించాలనే మంచి ఉద్దేశ్యంతో కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని కోదాడ మున్సిపల్ ఛైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ తెలిపారు. ఆ తీర్మానం ఎలా అయినా అయిపోతుందని తెలిసి కూడా, అమాయకులైన కార్మికులను కొంత మంది తమ రాజకీయ లబ్ది కోసం, వారికి నిజం చెప్పకుండా ధర్నా పేరుతో మునిసిపాలిటీకి తీసుకువచ్చి, ఛైర్ పర్సన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేయించడం చాలా విడ్డురంగా ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కాంట్రాక్టర్ ను నియమించడం వలన 5 నెలలుగా కార్మికులకు జీతాలు ఇవ్వడం కుదర లేదని, దీనిపై సహచర కౌన్సిలర్ బత్తిని హనుమంతరావు కోర్టును ఆశ్రయించగా, గౌరవ హైకోర్టు ఆదేశానుసారం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం టెండర్ రద్దు చేసి, తదుపరి కార్మికులకు పని చేసిన కాలంకు జీతాలు ఇవ్వడానికి కౌన్సిల్ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అతను కోర్టును ఆశ్రయించడం వల్లనే, రాబోయే రోజులకు సరయిన పద్దతిలో కార్మికులను నియమించుకునేందుకు దారి క్లియర్ అయిందని తెలిపారు. ఈ విషయాన్ని అర్థం చేసుకోకుండా రాజకీయ లబ్ది కోసం కొందరి సూచనలతో అమాయకులైన కార్మికులతో బత్తిని హనుమంతరావు ఇంటిపై దాడి చేయించడం చాలా అమానుషం అన్నారు. ఎంతో ప్రశాంతంగా ఉండే కోదాడ పట్టణంలో రాజకీయ లబ్ది కోసం ప్రజా ప్రతినిధులను భయభ్రాంతులకు గురి చేయడం, ప్రజలను తప్పుదోవ పట్టించడం చాలా హేయమైన చర్య అని మునిసిపల్ ఛైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం



**కోదాడ, ):** కోదాడ మండలం సిఐటియూ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి పత్రం ఇచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ మాట్లాడుతూ స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని, వారికి నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటి, సామాజిక భద్రత చర్యలు అమలు చేయాలని, స్కీం వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, అన్ని రాష్ట్రాలలో వివిధ రంగాలలో స్కీం వర్కర్లందర్నీ, ఒకే రకమైన సర్వీసు రూల్స్ ఉండాలని కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. గీత, కే. నరసయ్య, సుగుణమ్మ, సంధ్య నారాయణమ్మ, ధనలక్ష్మి మాణిక్యం, నాగమణి, రహిమన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు టీఆర్ఎస్ ఆర్టీసీ గుడ్ న్యూస్

- మొదటి పేజి తరువాయి

ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తెలుగువారి పండుగలలో సంక్రాంతికి ఒక ప్రత్యేకత ఉంది. మూడు రోజుల పాటు ఈ ఫెస్టివల్ ను జరుపుకుంటారు. సొంతూళ్లకు వెళ్లేందుకు హైదరాబాద్ నుంచి ప్రజలు బస్సులను ఆశ్రయిస్తుంటారు. ఇదే అదునుగా భావించే ప్రైవేట్ వాహనదారులు అడ్డగోలుగా దోచుకోకుండా ఉండేందుకు రద్దీ రూట్లల్లో ఆర్టీసీ బస్సులనుఅధికారులు ఏర్పాట్లుచేశారు.

# రేవంత్.. పార్టీ మారినందుకు ఎంత తీసుకున్నవ్

- మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై మొయినాబాద్ పీఎస్ లో సీఎల్పీ ఫిర్యాదు చేయడంపై స్పందించిన రోహిత్ రెడ్డి కాంగ్రెస్ చర్య హాస్యాస్పదంగా ఉందని అన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు ఇప్పుడు ఫిర్యాదు చేయడం ఏంటని ప్రశ్నించారు. రేవంత్ ఆరోపణలకు తలాతోకా లేదని అదే తాను పెట్టిన కేసులో ఆధారాలున్నాయని అన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలుతో బీజేపీకి సంబంధం లేకపోతే వాళ్ల లీగర్ టీం ఎందుకు కోర్టులో వాదిస్తోందని ప్రశ్నించారు.బ్లాక్ మెయిలింగ్?కు రేవంత్ రెడ్డి బ్రాండ్ అంబాసిడర్ అని రోహిత్ రెడ్డి ఆరోపించారు. ఆయన గుణం తెలిసినందునే కేసీఆర్ అప్పట్లో జెడ్పీటీసీ టికెట్ కూడా ఇవ్వలేదని అన్నారు. రేవంత్ కాంగ్రెస్ లో చేరేటప్పుడు రాజీనామా లేఖను స్పీకర్ కు ఇవ్వకుండా చంద్రబాబుకు ఇచ్చారని చెప్పారు. ఆయన నేతృత్వంలో జరిగిన రెండు ఎన్నికలల్లో పార్టీ పరిస్థితి గల్లంతైందని చెప్పారు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారమే కాంగ్రెస్ ను టీఆర్ఎస్ లో విలీనం చేశామని రోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల కోసం, ప్రాంత అభివృద్ధి కోసమే తప్ప, ఒత్తిళ్లకు, ప్రలోభాలకు తలొగ్గి పార్టీ మారలేదని చెప్పారు. 12 మంది ఎమ్మెల్యేలపై రేవంత్ చేసిన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని అన్నారు.కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటయ్యాయని అందరికీ అర్థమైందని, రానున్న రోజుల్లో ప్రజలే వారికి బుద్ధి చెప్తారని అన్నారు.

# 13 పేపర్లు చదివే చిన్నదొరకు రైతు ఆత్మహత్య వార్త కనిపించలేదా

- మొదటి పేజి తరువాయి

నెల రోజుల నుంచి కామారెడ్డి పట్టణ రైతులు ఆందోళన చేస్తుంటే.. మున్సిపల్ మంత్రికి ఒక్క పేపర్లో వార్త దొరకలేదా అని షర్మిల నిలదీశారు. ఒక రైతు ప్రాణాలు విడిస్తే తప్ప మీ సర్కారు స్పందించదా అన్నారు. ఇండస్ట్రియల్ జోన్? ఏర్పాటు చేసేందుకు పచ్చటి భూములే దొరికాయా అంటూ మండిపడ్డారు. ప్రభుత్వం తీసుకుంటున్న దిక్కుమాలిన నిర్ణయాలతో రైతులను బలి చేస్తారా అంటూ కడిగిపారేశారు. ఇంకెంత మంది రైతులు చనిపోతే మీ కండ్లు చల్లబడుతాయ్ అంటూ షర్మిల వ్యాఖ్యలు చేశారు. కామారెడ్డి టౌన్ కొత్త మాస్టర్ ప్లాన్ పై ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని షర్మిల డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం చేయాలని %వా=% తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తోందని షర్మిల అన్నారు. ఒక్క రైతుకు అన్యాయం జరిగినా ఊరుకునేది లేదని ఉద్యమిస్తామని ఆమె హెచ్చరించారు. ఇదిలా ఉంటే.. ఇటీవల రిలీజ్ చేసిన ముసాయిదా నోటిఫికేషన్‌లో కామారెడ్డి టౌన్‌కు సమీపంలో ఉన్న అగ్రికల్చర్ భూములను ఇండస్ట్రియల్ ఏరియాగా ప్రతిపాదించడం పై రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రాములు అనే రైతు ఆత్మహత్య చేసుకోవడంతో రైతుల ఆందోళన మరింత ఉధృతమైంది. ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతలు కూడా రైతుల ఆందోళనకు మద్దతు తెలుపుతున్నారు. రైతుల అభిప్రాయన్ని సేకరించిన తర్వాతే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.